# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 09-03-2016**

తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో తాము భాగస్వాములం అవుతామని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఇర్కాన్ ( IRCON International Limited ) ముందుకొచ్చింది. ఇర్కాన్ సిఎండి మోహన్ తివారి, అడిషినల్ జనరల్ మేనేజర్ దొడ్డయ్య, ఇతర అధికారులు బుధవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును కలిశారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రహదారులతో పాటు పలు రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి వేసుకున్న ప్రణాళికలను సిఎం వారికి వివరించారు. హైదరాబాద్‌లో ఎస్ఆర్‌డిపి, సిసిసి, మూసి ఫ్లై ఓవర్ తదితర ప్రాజెక్టుల గురించి వివరించారు. రైల్వే స్టేషన్లతో పాటు రైల్వే సంబంధమైన పలు నిర్మాణాలు చేపట్టిన అనుభవం వున్న ఇర్కాన్, హైదరాబాద్, తెలంగాణలో పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ సలహాదారుడు ఆర్. విద్యాసాగర్ రావు, సిఎంఒ ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**